# 18. వికాస సంబంధమైన భావన మరియు అభివృద్ధి సూత్రాలు

**మీరు మీ శీర్షిక చదువుతుంటే మీ మనస్సులో ఎలాంటి ఆలోచనలు వస్తున్నాయి? మీ కుటుంబంలోని శిశువు యొక్క ఎదుగుదలను మీరు గమనించే ఉంటారు. ఎదుగుదలనే వికాసం అని కూడా అంటారు. వికాసం యొక్క అభివృద్ధి ఎలా జరుగుతుంది? అందరి పిల్లలలో వికాసం ఒకేలా ఉంటుందా? ఈ విషయాలను అర్థం చేసుకోవడానికి అభివృద్ధి అనే అంశాన్ని అర్థం చేసుకోవడం ముఖ్యం.**

**ఉద్దేశ్యం**

- విషయం యొక్క పూర్తి పూర్వపరిశీలన తెలుసుకోవడం
- వృద్ధి మరియు అభివృద్ధిలోని వ్యత్యాసాన్ని అర్థం చేసుకోవడం
- అభివృద్ధి రకాలను గ్రహించుట
- శారీరక అభివృద్ధి యొక్క దశను గ్రహించుట
- డైనమిక్ అభివృద్ధిని గుర్తించడం

**ఆక్టివిటి–1 :** విద్యార్థులను 4 సమూహాలుగా విభజించి ఇచ్చిన విషయమును గురించి చర్చించాలి మరియు అందరి ముందు ప్రదర్శించాలి.

సమూహము 1 :– పుట్టినప్పటి నుండి 1 సంవత్సరం వరకు వచ్చే మార్పులు

సమూహము 2 :– 1 సంవత్సరం నుండి 5 సంవత్సరాల వరకు గమనించే మార్పులు

సమూహము 3 :– 5 సంవత్సరాల నుండి 12 సంవత్సరాల వరకు గమనించే మార్పులు

సమూహము 4 :– 12 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల వరకు గమనించే మార్పులు

**రండి చర్చిద్దాము :**

1. అందరు పిల్లలలో శారీరక మార్పులు ఒకేలా ఉంటుందా? బోర్లా పడటం, పళ్ళు రావడం, మెడను నిలబెట్టడం, కూర్చోవడం, నడవడం మొ॥వి.

2. శారీరక మార్పులు ఏ విషయాలపై ఆధారపడుతుంది?

3. శారీరక మార్పులు కాకుండా ఇంకా ఎలాంటి మార్పులు జరుగుతాయి?

**క్రింద ఇవ్వబడిన పేరాను పెద్దగా మరియు స్పష్టంగా చదవండి:**

వికాసం అంటే అర్థము పిల్లలలో జరిగే గుణాత్మక, మానసిక లేదా భావోద్వేగ మార్పుల అభివృద్ధి, వికాసం అనే పదాలను సమానంగా ఉపయోగిస్తాం. కానీ అభివృద్ధి మరియు వికాసం రెండూ భిన్నమైనవి. ఒక వ్యక్తి యొక్క శారీరక వికాసం తర్వాత కూడా వికాస ప్రక్రియ జరుగుతూనే ఉంటుంది. అభివృద్ధి యొక్క సంబంధం కేవలం శారీరక వృద్ధి కోసమే జరుగుతుంది. వికాసం అన్ని అంశాలతో సంబంధం కలిగి ఉంటుంది. అవి శారీరక, జ్ఞానం, భాష, ఉద్వేగ మరియు సామాజికపరమైనవి. దీని ఆధారంగా మనము అభివృద్ధిని కొలవవచ్చు మరియు వికాసము గుణాత్మకమైనదని చెప్పవచ్చు.

**ఆక్టివిటి-2 :** విద్యార్థులను 5 సమూహాలుగా చేసి మరియు క్రింద ఇచ్చిన సూచనల అనుగుణంగా 5 చీటీలను తయారు చేయాలి. ప్రతి ఒక్క సమూహం ఒక చీటీని తీయమని చెప్పాలి. చీటీలో ఉన్న విషయంపై చర్చించి ఆ విషయాన్ని అందరి ముందు ప్రదర్శించాలి. క్రింద కొన్ని విషయాలు ఇవ్వబడ్డాయి.

1. శారీరక వికాసమును ఎలా గుర్తించగలరు?

2. పిల్లలలో జరిగే శారీరక వికాసమును ప్రభావితం చేసే కారకాలు

3. పిల్లలలో జరిగే శారీరక వికాసమే కాకుండా ఇతర వికాసాలు అవి, భావాతమ్మక, సామాజిక, భాషా మరియు ఉద్వేగ వికాసం.

4. పిల్లలలో జరిగే వికాసాలపై వాతావరణ ప్రభావం

**క్రింద ఇవ్వబడిన పేరాను పెద్దగా మరియు స్పష్టంగా చదవండి:**

వాతావరణంలో దగ్గరగా ఉండే అంశాలు ఎన్నో ఉంటాయి. అవి తల్లిదండ్రులు, మిత్రులు, బడి, చుట్టుప్రక్కలవారు మరియు సామాజిక, ఆర్థిక పరిస్థితులు. ఈ కారకాలు అభివృద్ధిని ప్రభావితం చేస్తాయి. పిల్లల గుణము యొక్క నాణ్యత వారసత్వంగా నిర్ణయించబడుతుంది. కానీ ఈ లక్షణాలు ఏ స్థాయిలో అభివృద్ధి చేస్తాయంటే అవి వాతావరణం ద్వారా లభించిన అవసరాల పైన ఆధారపడతాయి. పిల్లలలో వంశపారంపర్య లక్షణాలను కలిగి ఉంటే వారు దానిని అభివృద్ధి చేయడానికి సరైన శిక్షణ తీసుకోవాలి. ఒకవేళ ఒక పిల్లవాడికి వంశపారంపర్య సంగీతం లక్షణం ఉంటే సరైన శిక్షణను తీసుకోవాలి. పిల్లలు తమ సామర్థ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి అవసరమైన వాటిని సమకూర్చాలి.

## రండి చర్చిద్దాము :

గుణాత్మక అభివృద్ధి అంటే వివిధ కండరాలలో పరివర్తన. కండరాల నియంత్రణ మరియు సమన్వయం పాటించడంలో సామర్థ్యంతో చేర్చబడుతుంది. మీరు గమనించే ఉంటారు, మొదట్లో నవజాత శిశువుకు తన కాళ్ళు, చేతులపైన నియంత్రణ ఉండదు. మెల్లిమెల్లిగా ఈ కండరాల పైన నియంత్రణ రావడం మొదలవుతుంది. ఈ వికాసాలు 2 రకాలు. స్థూల కండర వికాసము మరియు సూక్ష్మ కండర వికాసము.

స్థూల కండర వికాసము : ఈ వికాసంలో పెద్ద కండరాలపైన నియంత్రణకు సంబంధించినవి. మొదటి 4 లేదా 5 సంవత్సరాల పిల్లలలో క్రింద ఇచ్చిన ప్రక్రియలు జరుగుతాయి.

1. పరిగెత్తడం  2. ఎగరడం  3. తాడు సహాయంతో దూకడం

4. బంతిని విసరడం మరియు పట్టుకోవడం  5. 3 చక్రాల సైకిల్‌ని నడపడం

6. మెట్లు ఎక్కడం

సూక్ష్మ కండర వికాసం : మొదట్లో చిన్న పిల్లలకు చేతులను ఉపయోగిస్తూ వస్తువులతో పని చేయడం మరియు వాటిని ప్రయోగించే సామర్థ్యం ఉండదు. పిల్లలు చిన్న చిన్న వస్తువులతో ఆడుతారు. ఇలా వారి కండరాలు పెరగడం ప్రారంభం అవుతుంది. కళ్ళు మరియు చేతుల మధ్య సమన్వయంలో మెరుగుదల వస్తుంది. ఇది సూక్ష్మ అభివృద్ధిగా పిలవబడుతుంది. ఉదాహరణ

1. స్వయంగా భోజనం చేయడం మరియు దుస్తులను వేసుకోవడం

2. రాయడం  3. రేఖా గణిత చిత్రాలను చూస్తూ గీయడం

4. అతికించడం  5. పిండితో మరియు మట్టితో ఆకారాలను చేయడం

6. డ్రాయింగ్ చేయడం  7. దారంతో పూసలను గుచ్చడం

**ఆక్టివిటి-3 :** పైన ఇచ్చిన కార్యాచరణలో ఒక్కొక్కటి బోర్డుపైన రాసి, విద్యార్థులను ఈ వికాసము దేనికి చెందినది అని చెప్పమనాలి.

**ఇది మీకు తెలుసా? :** 3,4 సంవత్సరాల పిల్లవాడు పెన్సిల్‌తో ఏవైనా గీతలు వంకర టింకరగా గీస్తూ ఉంటే వాళ్ళని ఆపే ప్రయత్నం చేయవద్దు, ఇది తప్పు అని కూడా చెప్పవద్దు. ఇది వాళ్ళు నేర్చుకునే మొదటి అడుగు. కాబట్టి వారిని మనం ప్రోత్సహించాలి.

**కఠిన పదాలు :** అభివృద్ధి, భావాత్మక, గుణాత్మక, వంశపారంపరంగా, ప్రయత్నము, అవసరము, స్థూల కండర వికాసం, సూష్ట కండర వికాసం.